ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త




: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

18-09-2025,గురువారం

# ఈసీ పై హైడ్రోజన్ బాంబ్

.కర్ణాటకలోని అలంద్ నియోజకవర్గంలో ఏకంగా 6,000కి పైగా ఓట్లను అక్రమంగా తొలగించే ప్రయత్నం జరిగింది.

.బీజేపీపై, ముఖ్యంగా ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ పై ఆయన నిప్పులు చెరిగారు.

.వ్యవస్థీకృతంగా ఓట్ల దొంగతనం జరుగుతోందని, దీనికి ఎన్నికల సంఘం రక్షణగా నిలుస్తోందని ఆరోపించారు.



**న్యూఢిల్లీ,సెప్టెంబర్18:**దేశంలో వ్యవస్థీకృతంగా ఓట్లతొలగింపులు,దొంగ తనాలు జరుగుతున్నాయి అని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఢిల్లీలో మీడియా ముందుకు వచ్చి పెద్ద బాంబు పేల్చారు. ఎన్నికల సంఘం సాక్షాత్తూ ఈ కుట్రకు రక్షణ కవచంలా వ్యవహరిస్తోందని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు.రాహుల్ గాంధీ వివరించిన ప్రకారం, కర్ణాటకలోని అలంద్ నియోజకవర్గంలో ఏకంగా 6,000కి పైగా ఓట్లను అక్రమంగా తొలగించే ప్రయత్నం జరిగింది.ఇది అనుకోకుండా బయటపడిన ఒక ఉదంతమని,ఇలాంటి ఎన్నో సంఘటనలు మిగిలి ఉండే అవకాశం ఉందని ఆయనఅన్నారు.వ్యక్తి పేరిట నమోదు అయ్యిందని ఓటర్ల జాబితాలో పేర్లు ఎలా తొలగిస్తున్నారో ఉదాహరణతో వివరించారు.ఒక బూత్ లెవెల్ అధికారి బంధువు పేరు ఓటర్ల జాబితాలో లేకపోవడంతో విచారణ జరిపారు.రికార్డుల్లో ఆ ఓటు తొలగించడానికి దరఖాస్తు పొరుగు వ్యక్తి పేరిట నమోదు అయ్యిందని తేలింది.అయితే ఆ వ్యక్తి తానే ఆ దరఖాస్తు చేయలేదని చెప్పడంతో అసలు వ్యవహారం బయటపడిందని రాహుల్ వివరించారు. ఈ ఘటనను ఉదహరిస్తూ రాహుల్ గాంధీ,ఓటు తొలగించిన వ్యక్తికీ తెలియదు,ఓటు పోగొట్టుకున్న వ్యక్తికీ తెలియదు.మధ్యలో ఉన్న గోప్యమైన శక్తులే >>2




## తెలంగాణ లో యథావిధిగా ఆరోగ్యశ్రీ సేవలు

**హైదరాబాద్,సెప్టెంబర్18:**తెలంగాణ రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ సేవలు యథావిధిగా కొనసాగుతున్నాయని అధికారులు స్పష్టం చేశారు.ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 87 శాతం ఆస్పత్రులు పేషెంట్లకు నిరంతర వైద్య సేవలు అందిస్తుండగా, కేవలం 13 శాతం ఆస్పత్రుల్లో మాత్రమే తాత్కాలిక అంతరాయం ఏర్పడిందని వివరించారు. ప్రజలకు వైద్య సేవలు అడ్డంకులు లేకుండా అందించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని సంబంధిత శాఖలు స్పష్టం చేస్తున్నాయి.చికిత్సలను ఆపకుండా కొనసాగించాలి ఆరోగ్యశ్రీ ఉదయ్ కుమార్ ఈ విషయంలో ఆస్పత్రి నిర్వాహకులతో ప్రత్యేకంగా సమావేశమై, చికిత్సలను ఆపకుండా కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం,ఆరోగ్యశ్రీ కింద గత రెండు వారాలుగా రోజుకు సగటున 844 శస్త్రచికిత్సలు (సర్జరీలు) జరగగా,ఈ రోజు మాత్రమే 799 సర్జరీలు పూర్తయ్యాయి.ఈ గణాంకాలు ఆరోగ్యశ్రీ సేవలు అంతరాయం లేకుండా సమర్థవంతంగా కొనసాగుతున్నాయనే విషయాన్ని ప్రతిబింబిస్తున్నాయి.ఆసుపత్రుల్లో చిన్నపాటి సమస్యలు కూడా తెలెత్తకూడదు ఆరోగ్యశ్రీ పథకం పేదలకు అతి ముఖ్యమైన వైద్య భరోసా కాబట్టి ప్రభుత్వం దానిని మరింత బలోపేతం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.ఆసుపత్రుల్లో చిన్నపాటి సమస్యలు తలెత్తినా, వాటిని వెంటనే పరిష్కరించేందుకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను సిద్ధం చేయాలని యోచిస్తోంది. పేదలు, మధ్యతరగతి ప్రజలు వైద్య ఖర్చుల భారం మోసే పరిస్థితి లేకుండా ప్రభుత్వ వైద్య సేవలు నిరంతరంగా కొనసాగించాలనే దిశగా అధికార యంత్రాంగం కృషి చేస్తోంది. ప్రజలు నమ్మకంతో ఆస్పత్రులను ఆశ్రయించవచ్చని అధికారులు హామీ ఇస్తున్నారు.



## ఆన్లైన్లో డిసెంబర్ నెల ఆర్జితసేవా టికెట్లు

**తిరుమల,సెప్టెంబర్18:** తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిరోజు వారీ,వారాంతపు ఆర్జిత సేవలకు సంబంధించి డిసెంబర్ నెలకోటా టిక్కెట్లు గురువారం ఉదయం నుండి టిటిడి ఆన్లైన్లో విడుదల చేస్తోంది.ఇందుకు టిటిడి ఐటి విభాగం అన్ని ఏర్పాట్లుచేసింది.శ్రీవాణిట్రస్ట్ బ్రేక్‌దర్శనాల టిక్కెట్ల దర్శనసమయం సాయంత్రం4.30గంటలకు నిర్ణయించింది.అంగప్రదక్షిణ టోకెన్లు ఆన్లైన్ లక్కీడిప్లో జారీచేస్తారు.నేడు 18వతేదీ ఉదయం 10గంటలకు ఆన్లైన్లో ఆర్జితసేవా టిక్కెట్లు విడుదల చేస్తే 20వతేదీ ఉదయం 10గంటల వరకునమోదు చేసుకోవచ్చు.ఈటిక్కెట్లు పొందిన భక్తులు 20వతేదీ నుండి 22వతేదీ మధ్యాహ్నం 12గంటలలోపు సొమ్ము చెల్లించి టిక్కెట్లు మంజూరవుతాయి.22వతేదీ ఉదయం 10గంటలకు కల్యాణోత్సవం,ఊంజల్సేవ,ఆర్జిత బ్రహ్మోత్సవం,సహస్రదీపాలంకారసేవల టిక్కెట్లను విడుదల చేయనుంది.దర్శన కోటా22న ఆన్లైన్లో వర్చువల్ సేవాటిక్కెట్లను మధ్యాహ్నం 3గంటలకు విడుదలవుతాయి.శ్రీవాణి టిక్కెట్లు 23న ఉదయం 11గంటలకు,వృద్ధులు దివ్యాంగులు దర్శనకోటా ఆగస్ట్23న మధ్యాహ్నం3గంటలకు విడుదల చేస్తారు.300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్ల కోటా 24న ఉదయం 10గంటలకు ఆన్లైన్లో విడుదల చేస్తారు.గదుల కోటాను మధ్యాహ్నం 3గంటలకు ఆన్లైన్లో విడుదల చేస్తారు.భక్తులు ఆన్లైన్లో స్వామివారి దర్శన టిక్కెట్లును టిటి దేవస్థానమ్స్.ఎపి.జివొవి.ఇన్"వెబ్ సైట్గద్వారా బుక్చేసుకోవాలి.

## సామాన్యుడి సైతం అందుబాటులో విమాన ప్రయాణం



**న్యూఢిల్లీ,సెప్టెంబర్18:**గత 11 ఏళ్లలో భారతదేశ విమానయాన రంగం అద్భుతమైన వృద్ధినిసాధించిందని కేంద్రపౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు తెలిపారు.2014లో కేవలం 11కోట్లుగా ఉన్న విమాన ప్రయాణికుల సంఖ్య2025 నాటికి 25 కోట్లకు చేరిందని ఆయన వెల్లడించారు.ఇది విమానయాన రంగంలో వచ్చిన విప్లవాత్మక మార్పులకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. యాత్రి సేవాదివస్,ప్రభుత్వ లక్ష్యాలు ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లోని హిండన్ విమానాశ్రయంలో దేశవ్యాప్త >>2

## నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు



**విజయవాడ,సెప్టెంబర్ 18:**ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు ఇవాళ్టి నుంచి ప్రారంభం కానున్నాయి. సుమారు 10 రోజులపాటు కొనసాగనున్న ఈ సమావేశాలు రాజకీయంగా, పరిపాలనా పరంగా కీలకంగా ఉండనున్నాయి. పంచాయతీరాజ్ చట్ట సవరణ,ఏపీ మోటార్ వెహికల్ ట్యాక్స్,ఎస్సీ వర్గీకరణ, మున్సిపల్ చట్టాల సవరణతో పాటు మొత్తం 6 ఆర్డినెన్సులను బిల్లుల రూపంలో ప్రవేశపెట్టే అవకాశముందని సమాచారం. దీంతో ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయాలకు చట్టపరమైన బలం చేకూరనుంది.ఇక టిడిపి ఈ సమావేశాల్లో చర్చకు 20 ప్రధాన అంశాలను ప్రతిపాదించనుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.ఇందులో "సూపర్6 హామీల అమలు, సాగునీటి ప్రాజెక్టులు,రాష్ట్ర ఆర్థిక పరిస్థితి,ఉద్యోగాలు,సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలు ప్రధానంగా ఉండే అవకాశం ఉంది.ప్రజా సమస్యలను బలంగా ప్రస్తావించేందుకు టిడిపి సిద్ధమవుతుండగా,సభలో వాతావరణం ఉత్కంఠభరితంగా మారనుందని విశ్లేషకులు అంటున్నారు.మరోవైపు,ప్రతిపక్ష హోదా విషయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.తాము ప్రతిపక్ష హోదా పొందితేనే సభ కార్యకలాపాల్లో పాల్గొంటామని ఆ పార్టీ నేతలు భావిస్తున్నట్లు చెబుతున్నారు.ఈ పరిస్థితుల్లో సభ సజావుగా నడుస్తుందా? లేక ప్రతిపక్ష హోదా అంశం చుట్టూ చర్చలు రగులుతాయా?అనేది చూడాలి.ఏదేమైనా,ఈ సమావేశాలు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వేడి గాలులను రేపడం ఖాయం

## అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా స్కూళ్లు: డిప్యూటీ సిఎం భట్టి



**ఖమ్మం,సెప్టెంబర్18:** పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతున్నదని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.పోలీస్ పరేడ్ గ్రౌండ్లో బుధవారం ఉదయం నిర్వహించిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలలో డిప్యూటీసిఎం మల్లుభట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకావిష్కరణ చేసి ప్రజలను ఉద్దేశించి తన సందేశాన్ని తెలియజేసారు.రైతాంగం,కూలీలు భూమి కొరకు,భుక్తి కొరకు భూ పోరాటాలు చేసి,నిజాంప్రభుత్వ సాయుధ రజాకార్లను ఎదురించారని, నిజాంసంస్థానాన్ని సమాఖ్య భారతదేశం ప్రజాపాలనలో భాగంగా,చేయుటకు ఎన్నో పోరాటాలు జరిగాయనీ,ఖమ్మం జిల్లాకు కూడా ఇట్టి పోరాటాలలో ప్రముఖమైన పాత్ర ఉందని తెలిపారు.ఆనాడు స్వామి: రామానంద తీర్థ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా సర్దార్‌జమలాపురం కేశవరావు మహనీయులు, కొమరంభీమ్,దొడ్డికొమురయ్య,చాకలిఐలమ్మ లాంటి అనేక మందిపోరాటంలో భాగస్వామ్యం అయ్యారని,రజాకార్లకు వ్యతిరేకంగా వీరోచితంగా పెద్ద ఎత్తున పోరాటం చేసి ఈ ప్రాంతాన్ని ప్రజా స్వామ్య పాలనలో భాగస్వామ్యం చేశారని,ఈ సందర్భంగా వారిని స్మరించుకోవడం మనందరి బాధ్యత అని తెలిపారు.మాహాకవి దాశరథి ఖమ్మం జిల్లా నుంచి ప్రయాణం సాగించారని, ఆనాడు,సంఘాల ఏర్పాటులో,గ్రంథాలయ ఉద్యమాలలో,రజాకార్లకు వ్యతిరేకంగా.ప్రజాప్రభుత్వం ఏర్పడే నాటికి రాష్ట్రఆర్థిక పరిస్థితి వీరొచితంగా జరిగిన పోరాటంలో ఖమ్మంకు ప్రముఖపాత్ర ఉందని,బొమ్మ కంటి సత్యనారాయణ రావు,రామ్‌చందర్ రావు,శీలం సిద్ధారెడ్డి,నల్లమల్ల గిరిప్రసాద్, మహ్మద్ రజబ్ అలీ,వెంగళరావు లాంటి అనేక ప్రముఖులు మన జిల్లా నుంచి ప్రముఖ పాత్ర పోషించారని,ఖమ్మం ప్రాంతం నుండి ఇమ్రోజ్‌ఉర్దూ పత్రికా ఎడిటర్ అయిన షోయబ్ ఉల్లా ఖాన్ నిజాం పరిపాలనకు వ్యతిరేకంగా కలమెత్తి రజాకార్ల చేతిలో మరణించారని అన్నారు.ప్రజాప్రభుత్వం ప్రజలకుఇచ్చిన హామీలన్నింటిని అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే అమలు చేయడం ప్రారంభించడం జరిగిందని, ప్రజా ప్రభుత్వం ఏర్పడే నాటికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు అభయహస్తం గ్యారెంటీ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రైతుభరోసా,ఇందిరమ్మ ఇండ్లు,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్,200యూనిట్లఉచిత విద్యుత్వంటి అనేకసంక్షేమ పథకాలను >>2

## ఉత్తరాఖండ్ లో మళ్లీ క్లౌడ్ బరస్ట్.. 10మంది గల్లంతు



**డెహ్రాడూన్,సెప్టెంబర్18:** బాబోయ్‌వద్దంటే వర్షాలు.ఎక్కడ చూసిన వరదలతో ప్రజలుతీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఆగస్టు నెల నుంచి దేశంలో పలు రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి.బంగాళఖాతంలో తరచూగా ఏర్పడుతున్న అల్పపీడనం వాయిగుండంగా మారి,భారీతుపానులు,వర్షాలతో నదులు,ప్రాజెక్టులు నీళ్లతో నిండిపోతున్నాయి.తద్వారా అకస్మాత్తుగా వరదలు వస్తున్నాయి.వీటికి తోడు ఇటీవల క్లౌడ్ బరస్లు సంభవిస్తుండడంతో ఎప్పుడు ఏఉపద్రవం వస్తుందో తెలియక భయంగుప్పిట్లో ప్రజలు జీవిస్తున్నారు.తాజాగా ఉత్తరాఖండ్లో మళ్లీక్లౌడ్ బరస్ట్ సంభవించి,పదిమంది గల్లంతు అయ్యారు. చమోలీజిల్లాలో కుండపోతవర్షాలు ఉత్తరాఖండ్‌లో చమోలీ జిల్లా నందానగర్ లో కుండపోతవర్షాలు కురిశాయి.దీనికారణంగా అక్కడక్లౌడ్ బరస్ట్ సంభవించింది.ఈ భారీ వరదలకునందానగర్ లో పదిమంది గల్లంతయ్యారు.అంతేకాక పలుఇళ్లు,కోడ్లు కొట్టుకుపోయాయి.ఆరుభవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. కొట్టుకు పోతున్న ఇళ్ల నుంచి ఇద్దరిని రెస్క్యూ బృందం రక్షించింది. మిగతా వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.వరదల్లో చిక్కుకున్న వారిని,రెస్క్యూబృందాలు సురక్షితప్రాంతాలకు తరలిస్తున్నాయి.తప్పిపోయిన పదిమందిలో ఆరుగురు కుంత్రిలలాఫాలి గ్రామం,ఇద్దరుసర్పాని,ఇద్దరు,దుర్మా ప్రాంతాలకు చెందినవారుగా గుర్తించారు. ఇందులో ఒక 75 ఏళ్ల పెద్దాయన, పదేళ్లబాలుడు కూడాఉన్నారు.ప్రస్తుతంచ మోలీలో ఇంకావర్షాలు, కురుస్తుండడంతో రెస్క్యూ ఆపరేషన్ కష్టమోతోందని చెబుతున్నారు. మరో రెండు రోజులువర్షాలు కురుస్తాయని వాతావరణ అధికారులుచెబుతున్నారు.డెహ్రాడూన్లో క్లౌడ్ బరస్ట్ కు 13 మంది మృతినాలుగు రోజుల క్రితం రాష్ట్ర రాజధాని డెహ్రాడూన్‌లో సంభవించిన మేఘాల విస్ఫోటనం కారణంగా కనీసం 13మంది మరణించారు.రోడ్లు,కొట్టుకు పోయాయి.ఇళ్లు, దుకాణాలు దెబ్బతిన్నాయి. రెండవ ప్రధాన వంతెనలు కూలిపోయాయి. నగరాన్ని చుట్టుపక్కల ప్రాంతాలకు అనుసంధానించే హైవేలుదారుణంగా తయారయ్యాయి. మరోవైపు కొండప్రాంత రాష్ట్రంలోని కొన్నిప్రాంతాల్లో భారీవర్షాలు కురుస్తుండటంతో ఉత్తరాఖండ్ తో పాటు హిమాచల్ ప్రదేశ్‌లో కూడా ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడడంతో ముగ్గురు మరణించారు.మరో మూడురోజులు వర్షాలు తప్పవుడెహ్రాడూన్, చంపావత్, ఉధమ్ సింగ్ నగర్ ఈనెల 20వ తేదీ వరకు అతిభారీ వర్షాలు కురుస్తాయని.జాగ్రత్తగా ఉండకపోతే మరింత ప్రాణనష్టం,తప్పదని ఉత్తరాఖండ్ ప్రభుత్వం ప్రజలను హెచ్చరిస్తున్నది.కొండచరియలు విరిగిపడటం, మోలిక సదుపాయాలు కూలిపోయే ప్రమాదం ఉందని హెచ్చరిస్తూ రెడ్ అలర్ట్ జారీ చేసింది.ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామీ ఈ పరిణామంపై ఆందోళన వ్యక్తం చేశారు.సహస్రధారా ప్రాంతంలో అనేకదుకాణాలు,హోటళ్లు దెబ్బతిన్నట్లు పేర్కొన్నారు.డెహ్రాడూన్‌లో సహస్రధారాలో భారీవర్షాల కారణంగా కొన్నిదుకాణాలు దెబ్బతిన్నవార్త విచారకరం. జిల్లా పరిపాలన,పోలీసులు ఇప్పటికే సంఘటనా స్థలంలో సహాయక చర్యలు చేపడుతున్నారు.నేను వ్యక్తిగతంగా ఈ పరిస్థితిని పర్యవేక్షిస్తున్నాను.అందరూ క్షేమంగా ఉండాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను" అని శ్రీలో పోస్ట్ చేశారు.మార్కెట్‌లోకి నీరు దూసుకువెళ్ళి అనేక వ్యాపార కేంద్రాలను ధ్వంసం చేసింది సహస్రధారా నది ఉప్పొంగి ప్రధాన మార్కెట్‌లోకి నీరు దూసుకువెళ్ళి అనేక వ్యాపార కేంద్రాలను ధ్వంసం చేసింది.

## 21వ విడత దీపావళికి ముందే రైతులకు 2000




**న్యూఢిల్లీ,సెప్టెంబర్18:** దేశవ్యాప్తంగా ఉన్నరైతులకు త్వరలో కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పనుంది. దీపావళి పండుగకు రెండు రోజుల ముందే పీఎం కిసాన్ నిధులు జమ కానున్నాయి.ఈసారి 21వ విడత నిధులు 2025 అక్టోబర్ 18న రైతుల ఖాతాల్లోకి జమ అవుతాయని సమాచారం.ఇటీవల కేంద్రం జీఎస్టీపై కొన్ని మార్పులు చేసింది. ఈ మార్పులు సెప్టెంబర్ 22 నుంచి అమలులోకి రానున్నాయి.మరోవైపు బిహార్ ఎన్నికల నోటిఫికేషన్ త్వరలో విడుదల కానుంది.అందుకే ప్రభుత్వం వీలైనంత త్వరగా రైతుల ఖాతాల్లోకి డబ్బులు జమ చేయాలని నిర్ణయించిందని తెలుస్తోంది.పీఎం కిసాన్ పథకం ముఖ్య ఉద్దేశ్యం దేశంలోని చిన్న,సన్నకారు రైతులకు ఆర్థిక సహాయం అందించడం ఈ పథకం ప్రధాన లక్ష్యం.ప్రతి సంవత్సరం 6,000 ఆర్థిక సహాయం లభిస్తుంది.ఈ మొత్తం మూడు సమాన వాయిదాలుగా (ఒక్కో వాయిదా 2,000) ప్రతి నాలుగు నెలలకోసారి డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ ద్వారా రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ అవుతుంది.కొత్తగా నమోదు చేసుకోవడానికి ఈ పథకంలో చేరాలనుకునే రైతులు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు:అధికారిక వెబ్‌సైట్ లోకివెళ్లాలి.హోమ్‌పేజీలో ఎంపికను ఎంచుకోవాలి.ఆధార్ నంబర్, మొబైల్ నంబర్ వంటి వివరాలు నమోదు చేయాలి. భూమి పత్రాలు,బ్యాంక్ ఖాతా వివరాలు అప్‌లోడ్ చేయాలి.అన్ని వివరాలు సరైనవిగా ఎంటర్ చేసిన తర్వాత సబ్మిట్ చేయాలి.స్టేటస్ లేదా లబ్ధిదారుల జాబితా చెక్ చేయడం ఎలా?మీ పేరు పీఎం కిసాన్ జాబితాలో ఉందో లేదో తెలుసుకోవాలంటే సైట్‌ను ఓపెన్ చేసి చెక్ చేయవచ్చు. ఇందుకు రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ లేదా ఆధార్ నంబర్ ఎంటర్ చేయాలి.అలాగే మొబైల్ యాప్ ద్వారా కూడా >>2

# యంగ్ ఇండియా స్కూళు

>>అమలు చేస్తున్నామని అన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని లక్ష్యంగా తెలంగాణ గ్రీన్ ఎనర్జీ పాలసీ 2025 ను ప్రజా ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని అన్నారు. 2030 నాటికి లక్షా 98 వేల కోట్ల పెట్టుబడితో 20 వేల మెగా వాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేసి లక్షా 14 వేల మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. ఇందిరా మహిళ శక్తి పథకం క్రింద మహిళా సంఘాల ద్వారా రెండు మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామని, ఇందిరా సౌర గిరి జల వికాసం క్రింద మన జిల్లాలో మొదటి విడత క్రింద 550 లబ్దిదారులను ఎంపిక చేసి సోలార్ పంపు సెట్ల ఏర్పాటుచేస్తున్నామని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా 128 రెసిడెన్షియల్ పాఠశాలలో 20 వేల 502 మంది విద్యార్థులకు విద్యతో పాటు నాణ్యమైన భోజనం వసతి కల్పిస్తున్నామని అన్నారు, జిల్లాలో 5 అసెంబ్లీ నియోజకవర్గాలలో 20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలో 200కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో, ఇంగ్లీష్ మీడియం బోధనతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం చేపట్టామని అన్నారు. రేషన్ కార్డులను అర్హులైన పేద కుటుంబాల అందరికీ పంపిణీ చేస్తున్నామని, మన జిల్లాలో నూతనంగా 24 వేల 818 కుటుంబాలకు రేషన్ కార్డ్ లను జారీ చేశామని అన్నారు. క్రిటికల్ కేర్ నిర్మాణ పనులు పురోగతిలో రాజీవ్ ఆరోగ్యశ్రీ కవరేజిని 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచామని, మధిర, సత్తుపల్లి పట్టణాలలో 34 కోట్ల చొప్పున ఖర్చు చేస్తూ 100 పడకల ఆసుపత్రి, కల్లూరులో 10 కోట్ల 50 లక్షలతో 50 పడకల కమ్యూనిటి హెల్త్ సెంటర్, పెనుబల్లి నందు 7 కోట్ల 50 లక్షలతో 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్మాణం పూర్తి చేయడం జరిగిందన్నారు. పాలేరు, సత్తుపల్లి పట్టణాల్లో 25 కోట్ల చొప్పున ఖర్చు చేస్తూ చేపట్టిన నూతన ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలు, వైరా పట్టణంలో 37 కోట్ల 50 లక్షలు ఖర్చు చేస్తూ చేపట్టిన 100 పడకల ఆసుపత్రి భవనం, ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి నందు 23 కోట్ల 50 లక్షలతో చేపట్టిన 50 పడకల క్రిటికల్ కేర్ నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయని అన్నారు. బీసిలకు 42 శాతం రిజర్వేషన్ తో సామాజిక తెలంగాణ సాధనకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఖమ్మం జిల్లాలో ఆర్ అండ్ బీ శాఖ ద్వారా 180 కోట్లతో మున్నేరు నదిపై తీగల వంతెన నిర్మాణ పనులు. 130 కోట్లతో వైద్యకళాశాల భవన నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయనీ, 139 కోట్లతో 10. రెండు వరుసల రహదారిని 4 వరుసల రహదారులుగా విస్తరించడం జరిగిందనీ, సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా జిల్లాలో లక్షా 38 వేల 790 ఎకరాలలో కొత్త ఆయకట్టుకు సాగునీటి వసతి కల్పన చేస్తున్నామని, దీని ద్వారా నాగార్జున సాగర్ ఎడమ కాలువ, వైరా, లంక సాగర్ ప్రాజెక్టులు, చిన్న నీటి వనరుల సాగునీటి సప్లిమెంట్ చేసేందుకు పాలేరు లింక్ కాలువ నిర్మాణ పనులు చేపట్టామని అన్నారు.

## 21వ విడత దీపావళికి ముందే రైతులకు 2000

>> స్టేటస్ తెలుసుకోవచ్చు. మొత్తంగా, ఈపథకం కోసంరిజిస్ట్రేషన్ ప్రక్రియఎప్పటికప్పుడు కొనసాగుతూనే ఉంటుంది. అర్హులైన రైతులు ఎప్పుడైనా ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా స్వయంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

## సామాన్యుడి సైతం అందుబాటులో విమాన ప్రయాణం

>> యాత్రి సేవా దివస్ 2025 కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రయాణికులకు ప్రపంచస్థాయి సేవలు, అత్యుత్తమ ప్రయాణ అనుభూతిని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. గత 11 ఏళ్లుగా ప్రధాని నరేంద్ర మోదీ దేశానికి ప్రధాన సేవకుడిగా పాలనను మార్చేశారు. ఆయన స్ఫూర్తితోనే మేము ప్రతి ప్రయాణికుడిని మా ప్రాధాన్యతగా భావిస్తున్నాం" అని రామ్మోహన్ నాయుడు అన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో విమాన ప్రయాణం కేవలం ఉన్నత వర్గాలకే పరిమితం కాకుండా, సామాన్య ప్రజలకు కూడా అందుబాటులోకి వచ్చిందని మంత్రి వివరించారు. ఉడాన్ వంటి పథకాల ద్వారా విమాన ప్రయాణం చౌకగా, సులభంగా మారిందన్నారు. ఉదాహరణకు, హిండన్ విమానాశ్రయం నుంచి 2020లో కేవలం ఒక్క సర్వీసు ఉండగా, ఇప్పుడు 16 నగరాలకు విమానాలు నడుస్తున్నాయని తెలిపారు. డిజిటల్ సేవలు, ఆత్మనిర్భర్ భారత్ డిజిటల్ ఇండియా మిషన్‌లో భాగంగా అతి త్వరలో దేశంలోని అన్ని విమానాశ్రయాల్లో వైఫై సేవలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఆయన కీలక ప్రకటన చేశారు. ఆత్మనిర్భర్ భారత్ పునాదులపై వికసిత భారత్ నిర్మించడమే లక్ష్యమని, దీని కోసం విమానయాన రంగంలోని భాగస్వాములందరూ స్థానిక ఉత్పత్తులనే ప్రోత్సహించాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఈసీ పై హైడ్రోజన్ బాంబ్

>> ఈ ప్రక్రియను హైజాక్ చేస్తున్నాయి" అనిమండిపడ్డారు. రాహుల్ హెచ్చరించారు. బీజేపీపై, ముఖ్యంగా ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ పై ఆయన నిప్పులు చెరిగారు.

## తిరుపతి - చెన్నై సప్తగిరి ఎక్స్ప్రెస్ రైలుకు ప్రత్యేక బోగీలు



**తిరుమల, సెప్టెంబర్18:** మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా దక్షిణమధ్యరైల్వేశాఖ ప్రయాణీ కులకు మరింత సౌకర్యవంతంగా సేవలందించేందుకు చూస్తోంది. తిరుపతి అంతర్జాతీయ స్థాయి రైల్వేస్టేషన్ గా అభివృద్ధి విస్తరణ జరుగుతున్న సమయంలో ప్రయాణీలకు సేవలు కూడా ధీటుగా అందించాలనే సదుద్దేశ్యంతో తొలిసారిగా తిరుపతి చెన్నై సెంట్రల్ మధ్య దడిచే సప్తగిరిఎక్స్ ప్రెస్ రైలుకు ఎల్బాచ్బీ బోగీలను అమర్చుతున్నారు. ఈ కోచ్లు అందుబాటులోకి రావడం తొలిసారిగా కావడంతో ప్రాధాన్యతను సంతరించుకుంది. ఎలీహెచ్బీ కోచ్లు అమర్చిన సప్తగిరి ఎక్స్ ప్రెస్లు ఈనెల 20వతేదీ నుండిప్రయాణీకులకు అందుబాటు లోకి రానుంది. తిరుపతి యాత్రాస్థలం ప్రాధాన్యత దృష్ట్యా ప్రతిరోజూ తిరుపతి నుండి పుత్తూరు, నగరి, తిరుత్తణి, అరక్కోణం మీదుగా చెన్నైకి ప్రయాణికులు అనూహ్యంగానే ప్రయాణిస్తున్నారు. రోజుకు సరాసరి తిరుపతి నుండి చెన్నైకి వందల సంఖ్యలో పలు రకాల వ్యాపారాలు, ఇతరత్రా ప్రైవేట్ ఉద్యోగాలు, ఇంజనీరింగ్ కళాశాలల్లో చదువుకునే విద్యార్థులు ప్రయాణీస్తున్నారు. ఇక చెన్నై నుండి తిరుపతికి వచ్చే ఈ రైల్లో యాత్రికులు కూడా రద్దీగానే ఉంటారు. రోజుకు రెండుసార్లు తిరిగే ఈ రైలును ఇప్పుడు అధునాతనంగా అన్ని హంగులతో బోగీలు మార్పు చేస్తున్నారు. 16053/16054, 16057/16058 నంబర్లతో ఆధునిక ఎల్బీహెచ్ కోచ్లతో నడుస్తాయి. ఈ కోచ్లకు మారిన తరువాత రైళ్ళ కూర్పులో మార్పులు ఉంటాయి. ఇందులోఒక ఏసి చైర్కోచ్, 10 చైర్కార్కోచ్లు, 4 జనరల్ సెకండ్ క్లాస్ కోచ్లు ఉంటాయి. అదనంగా దివ్యాంగులకు అను కూలంగా ఒక సెకండ్ క్లాస్ కోచ్, ఒక లగేజీ కమ్ బ్రేక్ వ్యాన్ కూడా రైల్లో ఉంటుంది. జర్మనీకి చెందిన సంస్థ డిజైన్చేసినబోగీలు. ఐసిఎఫ్ రూపొందించిన బోగీలకంటే ఈఎలీహెచ్బీ బోగీలు మరింత సౌకర్యవంతంగా ఉంటాయి. గరిష్టంగా 160 కిలోమీటర్ల వేగానికి అను గుణంగా ఈకోచ్లు రూపొందించారు.

## మద్యం కుంభకోణం కేసులో దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి

**విజయవాడ, సెప్టెంబర్18:** తాజాగా మద్యం కుంభకోణం కేసులో తాజాగా దర్శి వైకాంగ్రెస్ పార్టీ ఎంఎల్ఎ బూచేపల్లి శివప్రసాదొడ్డి పేరు తెరపైకి వచ్చింది. గత ఎన్నికల్లో ఓటర్లకు పంపిణీ చేసేందుకు మద్యం ముడుపుల సొమ్మును ఆయనకు అందచేసినట్లు సిట్ దర్యాప్తులో తేలింది. దీంతో దాఖలు చేసిన రెండో అనుబంధ అభియోగపత్రంలో శివప్రసాదొడ్డి పేరు ప్రస్తావించింది. గతేడాది మే 13న సార్వత్రిక ఎన్నికల పోలింగ్ జరగ్గా, కొద్దిరోజుల ముందు అంటే ఏప్రిల్ 21, 22 తేదీల్లో చెవిరెడ్డి భాస్కరరెడ్డి, బాలాజీకుమార్ యాదవ్ ప్రకాశం జిల్లా పొదిలిలో ఉన్నట్లు అభియోగపత్రంలో పేర్కొంది. అదే సమయంలో బాలాజీకుమార్ యాదవ్ శివప్రసాద్ రెడ్డి తో పలుమార్లు ఫోన్కాల్స్ మాట్లాడారని వెల్లడించింది. చిత్తూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల పరిధి లోని పలువురు వైకాపా అభ్యర్థులకు ఎన్నికల ఖర్చుల నిమిత్తం మద్యం ముడుపుల సొమ్ము చేరవేతంతా చెవిరెడ్డి నేతృత్వంలోని సాగిందని సిట్ ఇప్పటికే ఆధారాలతో తేల్చింది. ఈ క్రమం లోనే శివప్రసాదొడ్డికి మద్యం ముడుపుల సొమ్ము అందించినట్లు సిట్ గుర్తించింది.



## ప్రతి ఇంటికి ఒక వ్యాపారి ఉండేలా చేయడం ప్రభుత్వ లక్ష్యం

**హైదరాబాద్, సెప్టెంబర్18:** ప్రతి ఇంటికి ఒక వ్యాపారి ఉండేలా చేయడం తమ ప్రభుత్వ లక్ష్యమని ఈ దిశగా బిజినెస్ డెవలప్మెంట్ సర్వీస్ ప్రొవైడర్లు కీలక పాత్ర పోషించాలని ఎంఎస్ఎంఈ మంత్రి శ్రీనివాస్ కొండపల్లి తెలిపారు. ఆయన సురంపల్లి ఏఎల్ ఏపి ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో బుధవారం జరిగిన బిడిఎస్ సర్టిఫికేట్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ, ఎంఎస్ఎంఈలు రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి అవసరమని చెప్పారు. బిడిఎస్ ప్రొవైడర్లు సాంకేతిక సలహాలు, వ్యాపార సలహాలు, మార్కెట్ లింకేజీలు అందించి పారిశ్రామికవేత్తలకు తోడ్పడాలని సూచించారు. ఈ సందర్భంగా 53 మంది బిడిఎస్ ప్రొవైడర్లకు సర్టిఫికెట్లు అందజేశారు. అంతేకాకుండా బిజినెస్ డెవలప్మెంట్ సర్వీస్ ప్రొవైడర్స్ ట్రైనింగ్ మాన్యువల్ ను ఆవిష్కరించారు. ఏఎస్ఈఏపి తో ఒప్పందం

ఏపీ ఎంఎస్ఎంఈ డెవలప్మెంట్ కార్పొరేషన్ అమలు సంస్థగా ఏఎస్ఈఏపి తో ఒప్పందం కుదుర్చుకుంది. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో ఐదుగురు చొప్పున మొత్తం 1,200 మంది బిడిఎస్ ప్రొవైడర్లను ఎంపిక చేయాలని నిర్ణయించారు. కార్యక్రమంలో భాగంగా కుప్పంలో మహిళలకు ప్రత్యేకంగా ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఏర్పాటు చేస్తున్న ఏఎస్ఈఏపి ప్రయత్నాన్ని మంత్రి ప్రశంసించారు. అదే విధంగా విజయనగరంలో కూడా



ఇలాంటి ఎస్టేట్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీ సర్ఫ్ సీఈఓ వి. కరుణ, ఏఎస్ఈఏపి అధ్యక్షురాలు రమా దేవి కన్నెగంటి, స్కిల్ డెవలప్మెంట్ సెల్ వైస్ చైర్పర్సన్ అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్ఫ్ ఏఎస్ఈఏపి మధ్య ఒప్పందం కుదిరింది. దీని ద్వారా గ్రామీణ పారిశ్రామిం వేత్తలు, స్వయంసహాయక సంఘాలకు సాంకేతిక జ్ఞానం, శిక్షణ, వ్యాపార సంబంధాలు లభిస్తాయి.

# పాఠశాలల్లో ఇక నైతిక విద్యాబోధన



విజయవాడ : విద్యతో పాటు నైతిక విలువలు ఉంటేనే విద్యార్థులు ఉన్నత స్థానానికి ఎదుగుతారనే వ్యక్తిత్వ వికాస నిపుణుల అభిప్రాయం. ఇందుకు అనుగుణంగా పాఠశాల స్థాయి నుంచే వారి మోరల్ ఎడ్యుకేషన్(విలువలతో కూడిన విద్య అందిం చాలనే ఆలోచన ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అందుకు తగినట్లుగా పిల్లలకు విలువలతో కూడిన పుస్తకాలను పాఠ్యంశాలతో పాటు అందిస్తోంది. ప్రస్తుతం పిల్లలపై సామాజిక మాధ్యమాల ప్రభావం పడుతోంది. వాటి కారణంగా వారి ప్రవర్తనలో మార్పు వచ్చే అవకాశం ఉంది. అందుకే పాఠశాల స్థాయిలోనే నైతిక విలువల పెంచేందుకు విలువల విద్య పుస్తకాలను ప్రభుత్వం సరఫరా చేసింది. ఉమ్మడి కుటుంబాలు తగ్గిపోయాయి. అమ్మమ్మ, నాన్నమ్మ, తాతయ్య పిల్లలకు నీతి, నిజాయతీ, సేవ, విలువలు నేర్పేవారని ప్రస్తుతం అలాంటి పరిస్థితి అన్ని చోట్లా లేదు. ఉద్యోగ, వ్యాపారాలు, అవసరాల రీత్యా వివిధ ప్రాంతా ల్లోతల్లిదండ్రులు, పిల్లలు మాత్రమే ఉంటున్నారు. నైతిక విలువలు తగ్గిపోతున్నాయి ప్రస్తుతం భార్యాభర్తలిద్దరూ ఉద్యోగాలు చేయడం, పని ఒత్తిడి ఇతర కారణాల వల్లపిల్లలకు సమయం కేటాయించ లేకపోతున్నారు. ఫలితంగా వారు సోషల్ మీడియా, టీవీలకే పరిమితమవు తున్నారు. నైతిక విలువలు తగ్గిపోతున్నాయి. కోపం, ఆందోళన, అశాంతి నెలకొంటోంది. అందుకే పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు నైతిక విలువలు నేర్పించాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (నైతిక విలువలు) చాగంటి కోటేశ్వరరావు సూచనలతో రాష్ట్ర విద్య, పరిశోధన శిక్షణ మండలి విలువల విద్య పుస్తకాలు రూపొందించింది. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 610 తరగతుల విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరం నుంచి విలువల విద్య పుస్తకాలను అందించనున్నారు. ఆయా పాఠ్యాంశాల వీడియోలు కావాలనుకునేవారు విద్యారంగ సలహాదారు చాగంటి కోటేశ్వరరావు సూచనలతో రాష్ట్ర విద్యపరిశోధన, శిక్షణ మండలి (ఎసీసీఇఆర్టీ) ఈ పాఠ్య పుస్తకాలను రూపొందించింది. ఆరో తరగతికి తోరణాలు, ఏడో తరగతికి మనోవికాసం, ఎనిమిది, తొమ్మిది తరగతులకసూక్తి సుధ, పదో తరగతికి అమృతధార పేరుతో ఈ పుస్తకాలను తీసుకువచ్చారు. ఇవి దాదాపు 39 పేజీల వరకు ఉన్నాయి. పుస్తకాల్లో క్యూఆర్ కోడ్ పెట్టారు. ఆయా పాఠ్యాంశాల వీడియోలు కావాలనుకునేవారు వాటిని స్కాన్ చేయవచ్చు. ఆయా జిల్లాల విద్యా శాఖ ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీకి చర్యలు తీసుకున్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వాటిని పంపిణీ చేసేలా చర్యలు తీసుకున్నామని ఎన్టీఆర్ జిల్లా, డీఈవో, సుబ్బారావు తెలిపారు. ఉమ్మడి జిల్లాలో దాదాపు 2500 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. సుమారు రెండు లక్షల యాభై వేల మంది విద్యార్థులు చదువుతున్నారు. ఆరు నుంచి పది విద్యార్థులకు ఒక్కో పుస్తకం ఇవ్వనున్నారు. ఇప్పటికే వాటిని పాఠశాలలకు సరఫరా చేశారు.

# నగరమంతా సాగరమే!




**హైదరాబాద్, సెప్టెంబర్18:** హైదరాబాద్ పై వరుణుడు మరోసారి విరుచుకు పడ్డారు. బుధవారం సాయంత్రం మూడు, నాలుగు గంటల పాటు క్లౌడ్ బరస్ట్ తరహాలోవర్షం కురిసింది. అత్యధికంగా మియాపూర్లో 9.7సెం.మీ. వర్షపాతం నమోదైంది. లింగపల్లిలో 8.2సెం.మీ. హెసియు వద్ద8.1 సెం.మీ. గచ్చిబౌలి లో 6.6సెం.మీ. వర్షం కురిసింది. ఆయా ప్రాంతాల్లో మధ్యరాత్రి వరకు వాన పడింది. నగరంలోని చాలా రోడ్లు నదులను తలపించాయి. పలు ప్రాంతాల్లో ట్రాఫిక్‌జామ్ ఏర్పడింది. లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. హైదరాబాద్లో పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తున్నందున అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అన్ని విభాగాలు సమన్వయంతో ప్రజలు ఇబ్బంది పడకుండా చూడాలని ఆదేశించారు. బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి హైదరాబాద్ నగరమంతా సాగరంలా మారిపోయిన దృశ్యంసాగరమేచాలా చోట్ల రోడ్లపై నీళ్లు నిలిచాయని, ట్రాఫిక్ కు అంతరాయం ఉన్నచోట్ల వెంటనే పోలీస్, హైడ్రా, ట్రాఫిక్ విభాగాలు తగిన చర్యలు చేపట్టాలన్నారు. లోతట్టు ప్రాంతాలు, నాలాలున్న చోట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప ఇండ్ల నుంచి బయటకు రావద్దని సూచించారు. జిహెచ్ఎంసీ, విద్యుత్తు విభాగాల అధికారులు వర్షం ఎక్కువ కురిసిన ప్రాంతాల్లో తగిన సహాయక చర్యలు చేపట్టాలన్నారు.

# మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్టు



**విజయవాడ, సెప్టెంబర్18:** బూడిద మాఫియాకు వ్యతిరేకంగా ఆందోళన చేపట్టిన వైసిపి నేత, మాజీ మంత్రి జోగి రమేష్‌ను పోలీసులు అరెస్టు చేయడంతో ఇబ్రహీంపట్నంలో ఉద్రిక్తత నెలకొంది. బూడిద డంపు వద్దకు వెళ్లడానికి అనుమతి ఇవ్వాలని వైసిపి డిమాండ్ చేసింది. అయితే పోలీసులు 144 సెక్షన్ను విధించారు. నలుగురికి మాత్రమే అనుమతినిచ్చారు. ఈ నేపథ్యంలో ఈరోజు మూలపాడులో బూడిద డంపుకు వెళ్లకుండా జోగి రమేష్ ఇంటి వద్ద పోలీసులు భారీగా మోహరించారు. బూడిద రవాణా ద్వారా ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ అక్రమార్జన చేశారని జోగి రమేష్ ఆరోపిస్తున్నారు. అయితే జోగి రమేష్ వ్యాఖ్యలను వసంత కృష్ణ ప్రసాద్ తీవ్రంగా ఖండించారు. దీంతో మూలపాడులో ఉద్రిక్తత ఏర్పడింది. ఈరోజు బూడిద డంపుకు వెళ్లడానికి వైసిపి సన్నద్ధమవ్వగా పోలీసులకు వైసీపీ శ్రేణులకు మధ్య వాగ్వివాదం నెలకొంది. ఇబ్రహీంపట్నంలో ఉద్రిక్తతల నడుమ మాజీమంత్రి జోగి రమేష్, వారి అనుచరులను వైసిపి నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి విజయవాడ వైపు తరలించారు. డంపింగ్ యార్డు వల్ల పరిసర ప్రాంతాలు మొత్తం కాలుష్యం మైలవరం నియోజకవర్గం ఇబ్రహీం పట్నంలోని ఫ్లయాష్(బూడిద) డంపింగ్ యార్డ్‌టెండర్లలో అక్రమాలు జరిగా యని మాజీ మంత్రి జోగి రమేష్ ఆరోపించారు. ఈ డంపింగ్ యార్డు వల్ల పరిసర ప్రాంతాలు మొత్తం కాలుష్యం అవుతాయని అన్నారు. నేడు ఆయన ఆ బూడిద డంపింగ్ యార్డు సందర్శనకు వెళ్తుండగా పోలీసులు అరెస్ట్ చేసిన పోలీసు స్టేషన్కి తరలించారు. మధ్యాహ్నం భవానీ పురం పోలీస్ స్టేషన్ నుంచి ఆయన విడుదల అయ్యారు. ఈ సందర్భంగా జోగి రమేష్ మీడియాతో మాట్లాడుతూ. వీటీపీ ఎస్లోఫ్లయాష్ టెండర్లు రద్దుచేయాలని, అక్రమంగాబూడిద నిల్వచేసి హైదరాబాది తరలించే ప్రక్రియను నిలిపివేయా లని మాజీమంత్రి జోగిరమేష్ డిమాండ్ చేశారు. ఈ బూడిదడంపింగ్ యార్డు వల్ల ఇబ్రహీంపట్నం పరిసరాల్లోని గ్రామాల్లో నీరు, గాలి కాలుష్యం బారిన పడే అవకాశంఉంది. పోరాటం కొనసాగిస్తాం అనిఆయనహెచ్చరించారు. గ్రామీ ణ ప్రజల జీవన ప్రమాణాలు పూర్తిగా దెబ్బ తింటాయి. కాలుష్యం నుంచి సురక్షితంగా ఉండాలంటే చెట్లను పెంచాలి. తక్షణమే అక్రమ డంపింగ్ ను స్వాధీనం చేసుకోకపోతే మా పోరాటం కొనసాగిస్తాం అని ఆయన హెచ్చరించారు. లోకల్ లారీ ఓనర్స్ ను ఆదుకునే విధంగా టెండర్లు రద్దు చేసే వరకు పోరాటం చేస్తామన్నారు. అలాగే, మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పై కఠినచర్యలు తీసుకోవాలని అధికారులకు చెబితే మమ్మల్ని అరెస్ట్ చేస్తున్నారని జోగి రమేష్ మండిపడ్డారు.

# కొంతమందినైనా జైలుకు పంపిస్తే కానీ ఈ సమస్య తీరదు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్18:** పంట వ్యర్థాల దహనంపై దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు తాజాగా విచారణ జరిపి కీలక వ్యాఖ్యలు చేసింది. ఇందుకు పాల్పడిన కొంతమంది రైతులనైనా జైలుకు పంపిస్తేనే మిగతా వారికి గట్టి సందేశం ఇచ్చినట్లవుతుందని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. రైతులు మనకు అన్నం పెడుతున్నారని, అయితే దాని అర్థం పర్యావరణాన్ని పాడు చేస్తుంటే చూస్తూ ఊరుకోవాలని కాదని ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్ అన్నారు. అధికారులు, రైతులపై సుప్రీం ప్రశ్నలు పంట వ్యర్థాలను తగలబెట్టకుండా రైతులకు సబ్సిడీలు, వివిధ పరికరాలు అందిస్తున్నట్టు అమికస్ క్యూరీ అపరాజిత సింగ్ కోర్టుకు తెలిపారు. అయితే, ఉపగ్రహాలు ఆయా ప్రాంతాల మీదుగా వెళ్లేటప్పుడు కాకుండా మిగిలిన సమయాల్లో వ్యర్థాలను కాల్చుకోవచ్చని అధికారులు చెప్పినట్టు రైతులు పదేపదే చెబుతున్నారని ఆమె విన్నవించారు. దీనిపై ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. కొందరినైనా జైలుకు పంపితేనే సరైన సందేశం వెళ్తుందని అభిప్రాయపడింది. రైతులపై జరిమానా విధించే ఆలోచన ఎందుకు చేయడం లేదని కూడా ప్రశ్నించింది. పర్యావరణాన్ని పరిరక్షించాలనే నిజమైన ఉద్దేశమే ఉంటే ఇలాంటి చర్యలకు దూరంగా ఎందుకు ఉండరని నిలదీసింది. పొల్యూషన్ కంట్రోల్ బోర్డుల్లో ఖాళీలపై ఆగ్రహం కొన్ని



రాష్ట్రాల్లోని పొల్యూషన్ కంట్రోల్ బోర్డుల్లో ఖాళీలు ఉండటంపై సుప్రీంకోర్టు అసహనంవ్యక్తం చేసింది. మూడు నెలల్లోగా అన్ని ఖాళీలను భర్తీ చేయాలని సెంట్రల్‌పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు, కమిషన్‌ఫర్ ఎయిర్‌క్వాలిటీమేనేజ్‌మెంట్ కు ఆదేశాలు జారీ చేసింది. ఢిల్లీఎన్‌సీఆర్ ప్రాంతంలో శీతాకాలంలో వాయు కాలుష్యం తీవ్రస్థాయికి చేరుకోవడానికి పంట వ్యర్థాల దహనం ప్రధాన కారణంగా గుర్తించారు. ఈ కాలుష్యాన్ని అరికట్టేందుకు మూడు వారాల్లోగా ప్రణాళికలు సమర్పించాలని కోర్టు సంబంధిత బోర్డులను ఆదేశించింది.



## లిక్కర్ స్కాం.. నిందితులకు రిమాండ్ పొడిగింపు

**విజయవాడ, సెప్టెంబర్18:** ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ వర్గాలను, ప్రజలను కుదిపేస్తున్న లిక్కర్ స్కాం కేసులో మరోసారి కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో జైలులో ఉన్న 8 మంది నిందితుల రిమాండ్‌ను విజయవాడ ఏసీబీ కోర్టు ఈ నెల 26 వరకు పొడిగించింది. నేటితో రిమాండ్ గడువు ముగియడంతో సిట్ అధికారులు వారిని కోర్టులో హాజరుపరిచారు. విచారణ అనంతరం కోర్టు రిమాండ్ పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ నిర్ణయంతో కేసు మరింత వేగం పుంజుకునే అవకాశం ఉందని న్యాయవర్గాలు భావిస్తున్నాయి. ప్రస్తుతం రిమాండ్‌లో కొనసాగుతున్న నిందితులపై మరిన్ని విచారణలు జరగనున్నాయి. సిట్ ఇప్పటికే కొన్ని ముఖ్యమైన వ్యక్తుల వాంగ్మూలాలను రికార్డు చేసింది. నిందితులు ఇచ్చిన సమాచారం ఆధారంగాఇంకా పెద్దమలుపులు తిరిగే అవకాశంఉందని భావిస్తున్నారు. కోర్టు ఆదేశాల మేరకు రిమాండ్ పొడిగింపుతో, ఈకేసుమరింత గంభీరదశకు చేరిందనిచెప్పొచ్చు. రాష్ట్రరాజకీయాల పైకూడా ఈస్కాంప్రభావం పడే అవకాశముండటంతో, రాబోయే రోజుల్లో మరిన్నిసంచలన విషయాలు వెలుగులోకి రావచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## అయ్యో! ఎంతపని చేశారు మెడికోస్..



**విజయవాడ, సెప్టెంబర్18:** చదువే జీవితం కాదు. ఈలోకం అక్షరజ్ఞానం లేనివారు కూడా బాగానే బతుకుతున్నారు. చదువు ప్రధానమే కానీ అది ప్రాణాలు, తీసుకునేంతలా ఉండకూడదు. గొప్ప డాక్టర్లు కావాలనే ఆశతో ఎంతోకష్టపడి చదివి నీట్ఎంట్రెన్స్ రాసి, మెడికల్ కాలేజీలో చేరిన, ఇద్దరువిద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. కన్నవారికి కడుపుకోతను మిగిల్చారు. దీనికి సంబంధించినపూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. విశాఖ గీతం కాలేజీలో విషాదం విశాఖ గీతం మెడికల్ కాలేజీలో హిమాచల్ ప్రదేశ్కు చెందిన ఎంబిబిఎస్ మొదటి సంవత్సరం చదువుతున్న విస్మాద్ సింగ్ (20)ఆత్మహత్య చేసుకున్నారు. ఈలోకం లోనేను బతకలేను. నాకు మరో జన్మవద్దని సూసైడ్‌నోటు రాసి, కాలేజీఆరోఅంతస్తునుంచికిందకు దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు. తలకు తీవ్రమైన గాయాలు కావడంతో విస్మాద్ సింగ్ స్పాట్ లోనే మరణించారు. జోత్స అనే యువతివిశాఖ ఎన్ఆర్ కాలేజీలో ఎంబిబిఎస్ మొదటి సంవత్సరం చదువుతుంది.



# మహిళలకు గుడ్ న్యూస్ ఇన్ఫోసిస్ రీస్టార్ట్ విత్ ఇన్ఫోసిస్" ప్రోగ్రాం




**హైదరాబాద్,సెప్టెంబర్18:** ఇన్ఫోసిస్ రీస్టార్ట్ విత్ ఇన్ఫోసిస్"ప్రోగ్రాం ప్రకటించింది భారతీయ ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్ తన శ్రామిక శక్తిలో మహిళా ఉద్యోగులను పెంచడానికి మరో ముందడుగు వేసింది.కంపెనీ ఇటీవల ఉద్యోగులకు పంపిన ఒక మెయిల్‌లో రీస్టార్ట్ విత్ ఇన్ఫోసిస్"అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రకటించింది.ఈ ప్రోగ్రాం పూర్తిగా మహిళల కోసం కేటాయించబడింది. ముఖ్యంగా, కెరీర్‌లో విరామం తీసుకున్న,తిరిగి పనిలోకి రాలనుకునే మహిళా నిపుణులను లక్ష్యంగా చేసుకుంది.ఈ ప్రోగ్రాం కోసం మహిళలకు కనీసం రెండు సంవత్సరాల పని అనుభవం ఉండాలి,అలాగే కనీసం ఆరు నెలల విరామం ఉండాలి.ఇన్ఫోసిస్ ప్రధానంగా డెవలపర్, టెక్ లీడ్, మేనేజర్ వంటి పదవులను భర్తీ చేయాలని చూస్తోంది.జావా,ఒరాకిల్, సేల్స్ ఫోర్స్,పెగాసస్,రియాక్ట్,పైథాన్,యాంగ్యులర్,ఇన్ఫార్మాటికా, సెలీనియం టెస్టింగ్ వంటి పలుటెక్నాలజీలలో అవకాశాలు లభిస్తున్నాయి. ఇన్ఫోసిస్ తనవిజన్ 2030లో భాగంగా,2030 నాటికి తన మొత్తం శ్రామిక శక్తిలో 45 మహిళా ప్రతినిధ్యం సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం కంపెనీ ఉద్యోగుల్లో మహిళలు సుమారు 39 ఉన్నారని తాజా నివేదికలో తెలిపింది.షాజీ మాథ్యూ ప్రకారం,ఈ ప్రోగ్రాం కెరీర్ విరామం తీసుకున్న ప్రతిభావంతులైన మహిళలు తిరిగి ఉద్యోగ రంగంలోకి రావడానికి సహాయపడుతుంది. ఇది కంపెనీ వైవిధ్యం మరియు చేరిక పట్ల ఉన్న కట్టుబాటులో భాగమని ఆయన తెలిపారు.ప్రోగ్రామ్‌లో చేరే మహిళలకు మెంటర్‌షిప్, నైపుణ్యాభివృద్ధి అవకాశాలు లభిస్తాయి.అలాగే, ఇన్ఫోసిస్ ఈ నియామకాలకు రిఫరల్ చేసే ఉద్యోగులను ప్రోత్సహిస్తోంది.విజయవంతమైన రిఫరల్‌లకు రూ.50 వేల వరకు రివార్డులు ఉంటాయి:3 పోస్టుల కోసం:రూ.10,000,4 పోస్టుల కోసం: రూ. 25,000,5 పోస్టుల కోసం: రూ. 35,000 6 పోస్టుల కోసం: రూ.50,000,202425 ఆర్థికసంవత్సరంలో మిడ్‌మేనేజ్‌మెంట్ పాత్రల్లో సుమారుగా 900 మహిళలు నియమితులయ్యారు,ఇదిగత సంవత్సరం కంటేదాదాపు రెండింతల వృద్ధి అని చెప్పవచ్చు.గ్లోబల్ దినివీ విజయ్ శివరామ్ అభిప్రాయపడుతూ,కోవిడ్ తర్వాత హైబ్రిడ్‌వర్క్ పాలసీల కారణంగా మహిళా నిపుణులుతిరిగి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు.చాలా మంది ఎడ్‌టెక్ ద్వారా కొత్త టెక్నాలజీలలో అప్‌స్కిల్ అయ్యారని పేర్కొన్నారు.ఒక సీనియర్ మహిళా టెక్ ప్రొఫెషనల్ ప్రకారం,ఇప్పుడు కంపెనీలు కేవలం మొత్తంవైవిధ్యం కాకుండా మేనేజ్‌మెంట్ స్థాయిలో కూడా మహిళల శాతం పెంచడంపై దృష్టి పెడుతున్నాయి.ఇది కష్టమర్ల కళ్లలో కంపెనీ గ్లోబల్ ఇమేజ్‌ను మెరుగుపరుస్తుందని అన్నారు ఇన్ఫోసిస్‌తనవార్షికనివేదికలోతెలిపినట్టుగా,మోస్ట్ ఇన్‌క్లూజివ్ కంపెనీస్ ఇండెక్స్ 2024"లో ఐదో సంవత్సరం వరుసగా చాంపియన్ ఆఫ్ ఇన్‌క్లూజన్గా గుర్తింపు పొందింది.

# నేపాల్ ప్రధాని సుశీలా కర్కికి మద్దతు తెలిపిన మోదీ



**హైదరాబాద్,సెప్టెంబర్16:** మోదీ–సుశీలా కర్కి ఫోన్ సంభాషణ: నేపాల్‌లో శాంతి స్థాపనకు భారత్ మద్దతు భారత ప్రధాని నరేంద్ర మోదీ గురువారం నేపాల్ తాత్కాలిక ప్రధాని సుశీలా కర్కితో ఫోన్‌లో మాట్లాడారు.ఇటీవల ఆ దేశంలో జరిగిన హింసాత్మక ఘటనల్లో ప్రాణాలు కోల్పోయిన వారికి ఆయన సంతాపం తెలిపారు.నేపాల్‌లో శాంతి,స్థిరత్వం నెలకొల్పడానికి భారత్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మోదీ భరోసా ఇచ్చారు.సుశీలా కర్కి తాత్కాలిక ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మోదీ ఆమెతో మాట్లాడటం ఇదే తొలిసారి. గత వారంఆందోళనలు, అవినీతి వ్యతిరేక నిరసనలు తీవ్రస్థాయికి చేరి హింసకు దారితీశాయి.ఈ ఘటనల్లో 70మందికి పైగా మృతిచెందగా, 1800మందికి పైగాగాయపడ్డారు. పెరుగుతున్న నిరసనల కారణంగా అప్పటి ప్రధాని కేపీ శర్మ ఓలీ పదవికి రాజీనామా చేయడంతో రాజకీయ అనిశ్చితిఏర్పడింది. ఈ పరిస్థితుల్లో నిరసనకారుల ప్రతిపాదన మేరకు మాజీ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సుశీలా కర్కి తాత్కాలిక ప్రధానిగా నియమితులయ్యారు.ఓ చారిత్రక ఘట్టమని తన శ్రీ ఖాతాలో ఈ సంభాషణ వివరాలను మోదీ పంచుకున్నారు. ఆయన ఇలా పేర్కొన్నారు:"నేపాల్ తాత్కాలిక ప్రధాని సుశీలా కర్కితో మాట్లాడాను.ఘర్షణల్లో మరణించిన వారికి సంతాపం తెలియజేశాను. నేపాల్‌లో శాంతి, పురోగతికి భారత్ సంపూర్ణ మద్దతు ఇస్తుంది."మహిళా ప్రధానిగా కర్కినియామకం, మహిళా సాధికారతకు ఓ చారిత్రక ఘట్టమని మోదీ ప్రశంసించారు.భారత్–నేపాల్ మైత్రి అనుబంధాలను మరింత బలపరిచే దిశగా ఈ సంభాషణ దోహదపడుతుందని రెండు దేశాలు నమ్ముతున్నాయి.ఇటీవల జరిగిన హింసాత్మక ఘటనల్లో మరణించిన వారికి సంతాపం తెలుపుతూ, నేపాల్‌లో శాంతి, స్థిరత్వానికి భారత్ మద్దతు ఇస్తుందని చెప్పారు.

# కల్కి 2 నుంచి దీపికా పదుకొనే ఔట్




**టాలీవుడ్,సెప్టెంబర్18:** టాలీవుడ్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా ఎదురుచూస్తున్న ప్రాజెక్ట్‌లలో కల్కి2 ఒకటి.నాగ్‌అశ్విన్ దర్శకత్వంలో రూపొందిన మొదటి కల్కిచిత్రం బ్లాక్‌బస్టర్ విజయాన్ని సాధించిన తర్వాత,ఈ సీక్వెల్‌పై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.విజువల్స్,కథ,స్టార్ కాస్ట్ కలిసి మొదటి భాగానికి ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చాయి.ఇప్పుడు రెండో భాగంమరింత గ్రాండియస్‌గా,టెక్నికల్‌గా హైఎండ్‌స్థాయిలో తెరకెక్కబో తోందని చిత్రబృందం ముందే ప్రకటించింది.ప్రభాస్ హీరోగా నటిస్తున్న ఈ సినిమాలో మొదట హీరోయిన్‌గా దీపికా పదుకొనేను ఫైనల్ చేశారు.దీపికా పదుకొనే, దిశా పటాని కథానాయికలుగా నటించారు.కమల్ హాసన్ విలన్‌గా నటించగా.అమితాబ్‌బచ్చన్,దుల్కర్‌సల్మాన్,శోభనతదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటించారు. వైజయంతీ మూవీస్ బ్యానర్ ఈ సినిమాను నిర్మిస్తుండటంతో,ప్రొడక్షన్ విలువలు కూడాభారీస్థాయిలోఉండబోతున్నాయి. కల్కి వంటి సినిమాలకు నిబద్ధత చాలా అవసరం.అయితే ఈ సినిమాకు పార్ట్ 2త్వరలోనే సెట్స్ మీదకు వెళ్లనున్నవిషయం తెలిసిందే.ఈ క్రమంలోనే ఈప్రాజెక్ట్‌కు సంబంధించి ఒకషాకింగ్ న్యూస్‌నుచిత్రబృందంవెల్లడించింది.ఈ ప్రాజెక్ట్ నుంచి బాలీవుడ్ నటి దీపికా పదుకొనే తప్పుకున్నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది.ఈ విషయాన్ని ఎక్స్ వేదికగా వెల్లడించింది.కల్కి 2సినిమాలో దీపికాపదుకొనే భాగంఅవ్వట్లేదని అధికారికంగా ప్రకటిస్తున్నాం. చాలావిషయాల్లో పరిశీలించిన తర్వాతతమ పార్ట్‌నర్‌షిప్ నుంచి విడిపోవాలనినిర్ణయించుకున్నాం.పార్ట్1 సినిమా చేయడానికి చాలాదూరం ప్రయాణించినప్పటికీ మామధ్య భాగస్వామ్యం కుదరలేదు.కల్కి వంటి సినిమాలకు నిబద్ధత చాలా అవసరం.ఆమె భవిష్యత్‌లో మరెన్నో సినిమాలు చేయాలని మేము శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము వైజయంతీ రాసుకొచ్చింది.

# రాబోతుంది అదివి శేష్ మళ్లీ 116గా, రాబోయే ప్రాజెక్ట్ వివరాలు




**టాలీవుడ్,సెప్టెంబర్18:** తెలుగు సినిమాల్లో తన కట్టుబడి,ఆకట్టుకునే కథలతో మరియు ప్రభావవంతమైన నటనతో ప్రత్యేక గుర్తింపు సంపాదించిన నటుడు, స్క్రీన్‌రైటర్ మరియు దర్శకుడు అదివి శేష్,ఇన్ ది రింగ్ విత్ ఫిల్మ్‌ఫేర్ షోలో ఫిల్మ్‌ఫేర్ ఎడిటర్ఇన్‌చీఫ్ జితేష్ పిళ్లైతో ఓ అన్‌ఫిల్టర్డ్ సంభాషణకు కూర్చునారు.ఈసంభాషణలో ఆయనతిరస్కారం,సహనం,మరియు ఆత్మవిశ్వాసం శక్తి గురించి చర్చించారు.వందలాది చిత్రాల ద్వారా తన సృజనాత్మకతను చూపిస్తూ,అదివి శేష్‌క్షణం,గూఢచారి,ఎవరు,మేజర్,హిట్: ది సెకండ్ కేస్ వంటి సినిమాలతో తెలుగు సినీ పరిశ్రమలో విప్లవాత్మక స్థానాన్ని సంపాదించారు.మేజర్ సినిమాలో మేజర్ సందీప్ ఉనికృష్ణన్ పాత్రద్వారా ఆయనకు జాతీయ గుర్తింపు లభించి, ప్రతి పాత్రలో నిజాయితీ మరియు లోతును తీసుకురావడంలో ఆయన ప్రతిభను నిరూపించారు.స్పై జానర్ పుట్టుక గురించి మాట్లాడుతూ,అదివి శేష్ అన్నారు:ప్రధానంగా,స్పై జానర్‌భారతదేశంలో గూఢచారి 116 అనే సినిమాలో 50లలో సూపర్‌స్టార్ కృష్ణ ద్వారా ప్రవేశించిందని నాకు అనిపిస్తుంది; తరువాత దీన్ని జితేంద్ర సార్ హీరోగా హిందీ లో ఫర్జ్ గా రీమేక్ చేశారు, అక్కడ ఆయన కూడా ఏజెంట్ 116నే. నా గూఢచారి 2 రాబోతుంది వచ్చే ఏడాది.ఈ సారి కూడా నేను 116నే,ఆ సంఖ్యతో మళ్లీ గుర్తింపు పొందుతాను.తన చిన్నతనపు అనుభవాలను కూడా ఆయన పంచుకున్నారు:నేను 13ఏళ్లవయసులో, కొద్దిగా పాకెట్ మనీ సంపాదించాలనుకున్నాను. అమెరికాలో ఉండే చాలా ఇండియన్ పిల్లలు చేస్తారన్న విధంగా, నేను కూడా ఒక ఇండియన్ గ్రోసరీ షోప్లో పని చేసాను. అక్కడ సీట్లు అమ్ముతూ,నా స్కూల్ అమ్మాయిలతో మాట్లాడే ప్రయత్నం చేస్తూ, కచ్ కచ్ హోటా హై దిదీ ఇచ్చే ప్రయత్నం చేసాను. ఒక్క డాలర్ డిస్కౌంట్ ఇస్తూ, చిన్న చిన్న డీల్‌లు చేసేది."సినిమా పరిశ్రమ నుండి ప్రేరణల గురించి మాట్లాడుతూ ఆయన చెప్పారు అమర్ అక్బర్ ఆంథోనీ సినిమా నుండి నిస్ప్రభా సీన్ ప్రాక్టీస్ చేసాను.అమీటాబ్ బచ్చన్ సర్ సీన్స్ నేర్చుకునే ప్రయత్నం చేసాను.నా తండ్రి చూపించారంటే, ఇది నాఫేవరెట్,అలా ఫోటోలు తీస్తూ,నేనేమీ ఆయనలాకాకుండా,కొత్తదాన్ని ప్రయత్నించాలి అని అనిపించింది.ఆ తర్వాత షారుక్ ఖాన్ ప్రదేశ్‌లోని నటనను చూసి ప్రాక్టీస్ మొదలుపెట్టాను.ఇలా చేస్తూ, మీరు మీకు ఇష్టమైన నటులవల్ల ప్రభావితంగా ఉంటారు.తన కెరీర్‌లో కష్టకాలాన్ని గుర్తు చేసుకుంటూ ఆయన చెప్పారు:5 సంవత్సరాలు నేను టైప్‌కాస్ట్ అయ్యా.పెద్ద ప్రాజెక్ట్స్ రావట్లేదు. ప్రతి ఒక్కరు నన్ను మంచి విలన్ అని, హీరోగా ప్రయత్నించకూడదని చెప్పేవారు.నేను మంచి విలన్ అయినా,ప్రకాష్ రాజ్ లాగే,ఆసమయంలో ఆఫర్లురాలేదు,కానీ నేనుఓర్పుగాఎదురుచూసాను."తన హరిత ప్రదేశం అభిప్రాయం గురించి ఆయన పంచుకున్నారు:చిన్నప్పటి నుండి,నా ఊహల్లో ఒక"హరిత ప్రదేశం ఉండేది, అక్కడ నా కావాల్సిన ప్రతి వస్తువు ఉంటుంది, అంతా సరిగ్గా ఉంటుందిఅని అనుకునేస్థలం.మేజర్ హిందీలో విజయవంతమైంది,అప్పుడు తరతరంగా హిందీ చిత్ర ఆఫర్లు రావడం మొదలైయింది. అప్పుడు నాకు తెలుసు, నేను ఎల్లప్పుడూ వెతికిన "హరిత ప్రదేశం బయటి ప్రపంచంలో కాదు, అది మన అలోచనల్లోనే ఉంది. జీవితాన్ని ఎలా నడిపిస్తామో అది ముఖ్యమని అర్థమయ్యింది."

# కన్యాకుమారి (ఆహా) మూవీ రివ్యూ




**టాలీవుడ్,సెప్టెంబర్18:** ఇటీవలి కాలంలో తెలుగు సినిమా రంగంలో చిన్న చిత్రాలు ప్రత్యేకమైన దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ముఖ్యంగా గ్రామీణ నేపథ్యంతో కూడిన కథలను ఎంచుకుంటూ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందిస్తున్నాయి.అందులో భాగంగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన తాజా చిత్రం కన్యాకుమారి. ఈ సినిమా గ్రామీణ వాతావరణంలో సాగే కథతో రూపొందినందున ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.ఈ చిత్రానికి దర్శకునిగా, నిర్మాతగా సృజన్ అట్టాడ వ్యవహరించడం విశేషం. రెండు బాధ్యతలను ఒకే వ్యక్తి నిర్వర్తించడం చిన్న సినిమాల్లో అరుదుగా కనిపించే విషయం.కంటెంట్‌పై నమ్మకముండడం వల్లనే సృజన్ ఈ రిస్క్ తీసుకున్నారని చెప్పవచ్చు. కథలో ప్రధాన పాత్రల్లో శ్రీచరణ్ రాచకొండ, గీత్ సైనీ నటించారు.కథ ఈ ఇద్దరి పాత్రల చుట్టూ తిరిగే కథలో గ్రామీణ జీవన శైలి,అక్కడి సామాజిక పరిస్థితులు, కుటుంబ సంబంధాలు వంటి అంశాలను హృదయానికి హత్తుకునేలా చూపించారని చిత్రబృందం చెబుతోంది.అయితే,ఆగస్టు 27న థియేటర్లకు వచ్చిన ఈ సినిమా,ఈ నెల 17వ తేదీ నుంచి"ఆహా"లో స్ట్రీమింగ్ అవుతోంది.మరి ఈ మూవీ ఎలా ఉందో రివ్యూ లో చూద్దాం.ఈ కథ శ్రీకాకుళం నేపథ్యంలో నడుస్తుంది. కన్యాకుమారి ( గీత్ సైనీ)ఓ మిడిల్ క్లాస్ అమ్మాయి.తను బాగా చదువుకుని సాఫ్ట్ వేర్ ఇంజనీర్ కావాలనేది ఆమె ఆశ ఆశయం.అయితే ఇంట్లో వాళ్లు ఆ విషయాన్ని లైట్ తీసుకోవడం వలన, గవర్నమెంట్ కాలేజ్ లో డిగ్రీ పూర్తి చేస్తుంది. శ్రీకాకుళంలోని ఒక బట్టల దుకాణంలో సేల్స్ గళ్ గా పనిచేస్తూ ఉంటుంది. అయినా ఇంజనీర్ కావాలనే కోరిక సిటీలో సెటిలైన సాఫ్ట్ వేర్ ఇంజనీర్ నే పెళ్లి చేసుకోవాలనే ఆలోచన ఆమెలో అలాగే ఉంటాయి.కథనం ఆ పక్కనే ఉన్న "పెంటపాడు"లో తిరుపతి అనే యువకుడు ఉంటాడు. అతను 7వ క్లాస్ వరకూ కన్యాకుమారితోనే కలిసి చదువుతాడు. అయితే వ్యవసాయం పట్ల గల ఇష్టంతో చదువు మానేస్తాడు. వ్యవసాయం చేస్తున్న కారణంగా అతనికి పెళ్లి సంబంధాలు రాకుండా పోతుంటాయి. దాంతో తనకి పెళ్లి కాదేమోనని తిరుపతి బెంగ పెట్టుకుంటాడు. ఆ సమయంలోనే అతను కన్యాకుమారితో మాటలు కలుపుతాడు. ఆమెకి దగ్గర కావడానికి ప్రయత్నిస్తాడు.అప్పుడు కన్యాకుమారి తన మనసులోని మాటను చెబుతుంది. తనకి సాఫ్ట్ వేర్ ఇంజనీర్ కావాలనే ఆశ ఉందనీ, సిటీలో జాబ్ చేసే వ్యక్తినే తాను పెళ్లి చేసుకుంటానని తేల్చి చెబుతుంది.అప్పుడు తిరుపతి ఏం చేస్తాడు?ఆమె కోసం అతను వ్యవసాయం మానేస్తాడా? సాఫ్ట్ వేర్ ఇంజనీర్ కావాలనే కన్యాకుమారి కోరిక నెరవేరుతుందా?అనే మలుపులతో ఈ కథ ముందుకు వెళుతుంది.విశ్లేషణ జీవితంలో ప్రతి ఒక్కరికీ ఒక బలమైన కోరిక ఉంటుంది.తప్పకుండా సాధించాలనే ఆశయం ఉంటుంది.అయితే ఆ ఆశయం దిశగా సాగే ప్రయాణంలో,ఒక్కోసారి నచ్చిన వ్యక్తులకు దూరం కావలసి వస్తుంది. అప్పుడు ఆ వ్యక్తులను వదులుకోవాలా? ఆశయాన్ని వదులుకోవాలా? అనే ఒక డైలమా చాలా మందికి ఎదురవుతూ ఉంటుంది.అలాంటి పరిస్థితి ఎదురైనప్పుడు కన్యాకుమారి ఏం చేసింది? అనేదే ఈ సినిమా కథ.మనం ఇష్టపడేవారి కోసం మన ఇష్టాలను కొన్ని వదులుకుని వెళ్లడమనేది ప్రేమలో ఒక కోణం.మనలను ప్రేమించేవారు మనం కోసం ఏమైనా వదులుకుని రావడమనేది మరో కోణం.అయితే ఎవరి కోసం ఎవరు త్యాగం చేయడానికి సిద్ధపడ్డారు? అనేది వాళ్ల మనసులలో అవతల వ్యక్తి పట్ల ఉన్న ప్రేమకి కొలమానంగా నిలుస్తుంది.ఈ కథలో అలాంటి ఒక త్యాగం ఎవరు చేశారనే దిశగా దర్శకుడు ఆసక్తిని రేకెత్తించిన తీరు ఆకట్టుకుంటుంది.

# కిస్ సినిమా తెలుగు ట్రైలర్ చూసారా?




తమిళ నటుడు కవిన్ ప్రస్తుతం హీరోగా నటిస్తున్న తాజా చిత్రం కిస్. గతంలో దాదా సినిమాతో భారీ విజయం సాధించి తమిళనాట మంచి మార్కెట్ సంపాదించుకున్న కవిన్ ఇప్పుడు ఈ కొత్త రొమాంటిక్ కామెడీ సినిమాతో మళ్లీ ఫ్యామిలీ ఆడియెన్స్‌ను అలరించేందుకు రెడీ అవుతున్నారు.ఈ చిత్రం మొదటి నుంచీ యువతలో,సినీ వర్గాల్లో కూడా ఆసక్తిని రేకెత్తించింది.ఈ సినిమాతో ప్రముఖ కొరియోగ్రాఫర్ సతీష్ కృష్ణన్ దర్శకుడిగా కొత్త ప్రయాణం మొదలు పెడుతున్నారు. సతీష్ ఇప్పటివరకు పలు హిట్ పాటలకు నృత్యరూపకాలు అందించి డ్యాన్స్ మాస్టర్‌గా పేరుగాంచారు.ఇప్పుడు ఆయన దర్శకత్వం వహిస్తున్న తొలి సినిమా కావడంతో ఇది ఎలా ఉండబోతోందో అన్న ఉత్సుకత అభిమానుల్లో ఎక్కువైంది.ఈ సినిమాలో మరింత స్టైలిష్‌గా కనిపించనున్నారట రోమియో పిక్చర్స్ బ్యానర్ పై నిర్మాత రాహుల్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు.ప్రొడక్షన్ విలువలు చాలా రిచ్‌గా,టెక్నికల్‌గా కూడా ఉన్నతంగా ఉండేలా చిత్రబృందం చూసుకుంటోంది.కవిన్ గత చిత్రాల కంటే ఈ సినిమాలో మరింత స్టైలిష్‌గా,కొత్త లుక్‌లో కనిపించనున్నారట.ముఖ్యంగా ఆయన కామెడీ టైమింగ్,రొమాంటిక్‌సీన్స్ ఈసినిమాలో ప్రధానహైలైట్‌గా నిలవనున్నాయని మేకర్స్ చెబుతున్నారు.సినిమా కథ వివరాలు పూర్తిగా రహస్యంగా ఉంచినప్పటికీ, ఇది ఫీల్ గుడ్ లవ్ అండ్ ఫన్ ఎంటర్టైనర్‌గా తెరకెక్కిందని తెలిసింది. యువతరానికి నచ్చేలా రొమాన్స్‌తో పాటు వినోదం,మంచి మ్యూజిక్ కలగలిపిన సినిమాగా రూపొందిందట.ఈ చిత్రం సెప్టెంబర్ 19న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.ఈ సందర్భంగా, సినిమా నుంచి తాజాగా తెలుగు ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్.ట్రైలర్ విడుదలఈ ట్రైలర్ చూస్తుంటే.ఇందులో కవిన్.ప్రేమ,ముద్దు అంటే అస్సలు ఇష్టపడని యువకుడి పాత్రలో కనిపిస్తున్నారు.గతంలో జరిగిన సంఘటనల కారణంగా ప్రేమపై నెగిటివ్ భావాలు ఏర్పడిన అతడి జీవితంలోకి ప్రీతి అనే అమ్మాయి ప్రవేశించిన తర్వాత ఎలాంటి మార్పులు జరిగాయి? అన్నదే ఈ సినిమా ప్రధాన కథాంశం.ఈ చిత్రం తెలుగు, తమిళంతో పాటు హిందీ భాషల్లో కూడా విడుదల కానుంది.

# రాంగోపాల్ వర్మపై మరో కేసు నమోదు

ప్రముఖ దర్శకుడు రాంగోపాల్ వర్మ ఎప్పుడూ సంచలనాలకు కేంద్రంగా నిలుస్తారు. తన సినిమాలతో పాటు వ్యాఖ్యలతోనూ వార్తల్లో నిలిచే ఆయనపై మరోసారి కేసు నమోదైంది. రిటైర్డ్ ఐపీఎస్ అధికారి అంజనా సిన్హా ఫిర్యాదు మేరకు రాయదుర్గం పోలీసులు కేసు నమోదు చేశారు.2022లో ఆర్జీవీ నిర్మాతగా దహనం అనే వెబ్‌సిరీస్‌ను రూపొందించారు.దర్శకుడు అగస్త్య మంజు ఈ ప్రాజెక్ట్‌కు దర్శకత్వం వహించారు. ఫ్యూడలిస్టులు, మావోయిస్టుల మధ్య జరిగే సంఘర్షణల ఆధారంగా కథను నిర్మించారు.ఈ వెబ్‌సిరీస్ 2022 ఏప్రిల్ 14న విడుదలైంది.దహనంలో ఒకమ్యూ నిస్టు నాయకుడి హత్యను చూపించారు.తండ్రి మరణానికి కొడుకు ప్రతీకారం తీర్చుకునే సంఘటనలతో కథ నడిచింది.ఈ క్రమంలో కొన్ని వాస్తవ ఘటనలను ఆధారంగా తీసుకున్నట్లు ఆర్జీవీ అప్పట్లో పేర్కొన్నారు.రిటైర్డ్ ఐపీఎస్ అంజనా సిన్హా ఈ విషయంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను ఎప్పుడూ ఆర్జీవీతో నిజజీవిత సంఘటనలు పంచుకోలేదని స్పష్టం చేశారు.

# మళ్లీ మ్యాచ్ ఎప్పుడంటే?



**న్యూఢిల్లీ,సెప్టెంబర్18:** ఆసియా కప్ 2025లో క్రికెట్ ప్రేమికులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఇండియా–పాకిస్థాన్ పోరుకు మరోసారి రంగం సిద్ధమైంది.టోర్నమెంట్ ప్రారంభం నుంచే ఈ రెండు జట్ల మధ్య పోరు ఎప్పుడు జరుగుతుందా అన్న అంచనాలు ఊపందుకున్నాయి. సూపర్–4 దశలో భాగంగా ఈ హై వోల్టేజ్ మ్యాచ్ ఈ నెల 21వ తేదీ ఆదివారం దుబాయ్ అంతర్జాతీయ స్టేడియం వేదికగా జరగనుంది. ఈ పోరులో విజయం సాధించిన జట్టు ఫైనల్‌కు చేరే అవకాశాలు మరింత బలపడతాయని క్రీడాభిమానులు భావిస్తున్నారు.యూఏఈ తో బుధవారం జరిగిన కీలక మ్యాచ్‌లో పాకిస్థాన్ ఘన విజయం సాధించడంతో ఈ ఆసక్తికర పోరు ఖరారైంది.సూపర్ 4కు చేరాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో పాకిస్థాన్ 41 పరుగుల తేడాతో యూఏఈని ఓడించింది.ఈ విజయంతో గ్రూప్ ఏ నుంచి భారత్ తర్వాత సూపర్ 4 దశకు అర్హత సాధించిన రెండో జట్టుగా నిలిచింది.ఇప్పటికే పాకిస్థాన్,యూఏఈలపై విజయాలు సాధించి టీమిండియా సూపర్ 4 బెర్తును ఖాయం చేసుకున్న విషయం తెలిసిందే.2025 యూఏఈతో జరిగిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ కాస్త తడబడింది.అయితే, చివర్లో పేసర్ షాహీన్ అఫ్రిది మెరుపు ఇన్నింగ్స్ ఆడటంతో మెరుగైన స్కోరు సాధించగలిగింది.అనంతరం లక్ష్య ఛేదనలో యూఏఈ గట్టిగానే పోరాడినా,కీలక దశలో చేతులెత్తేసింది.కేవలం 20 పరుగుల వ్యవధిలోనే చివరి 7 వికెట్లను కోల్పోయి 105 పరుగులకు ఆలౌట్ అయింది.కాగా,మ్యాచ్ రిఫరీపై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు చేసిన ఫిర్యాదుకు సంబంధించిన వివాదంతో ఈ మ్యాచ్ గంటకు పైగా ఆలస్యంగా మొదలైంది.ఈ తాజా ఫలితంతో గ్రూప్‌ఏలో భారత్ అగ్రస్థానంలో,పాకిస్థాన్ రెండో స్థానంలో నిలవడం దాదాపు ఖాయమైంది.దీంతో ఆదివారం జరగనున్న సూపర్ 4 పోరులో ఈ రెండు చిరకాల ప్రత్యర్థులు మరోసారి అమీతుమీ తేల్చుకోనున్నారు.

# ఇంగ్లాండ్‌పై సాల్ట్ మెరుపులు ఐర్లాండ్‌పై తొలి 20 విజయం




ఫిల్ సాల్ట్ మరొకసారి అద్భుత ప్రదర్శన కనబరుస్తూ ఇంగ్లాండ్‌కు విజయాన్ని అందించాడు. డబ్లిన్‌లో జరిగిన మూడు మ్యాచ్‌ల 20 సిరీస్ తొలి మ్యాచ్‌లో ఇంగ్లాండ్ 4 వికెట్ల తేడాతో ఐర్లాండ్‌ను ఓడించింది.ఇంగ్లాండ్ ఓపెనర్ సాల్ట్ 46 బంతుల్లో 89 పరుగులు చేశాడు. రెండో వరుస సెంచరీ దిశగా సాగుతుండగా,15వ ఓవర్ చివరి బంతికి రాస్ అడైర్ చేతిలో క్యాచ్ అవడంతో అద్భుత ఇన్నింగ్స్ ముగిసింది. అయినప్పటికీ అప్పటికే ఇంగ్లాండ్ విజయానికి బలమైన పునాది వేసాడు.ఐర్లాండ్ కఠినమైన లక్ష్యాన్ని 18 ఓవర్లు కూడా పూర్తి కాకముందే ఇంగ్లాండ్ ఛేధించింది. 21 ఏళ్ల జాకబ్ బెతెల్ తొలిసారి ఇంగ్లాండ్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. అతను 16 బంతుల్లో 24 పరుగులు చేసి మెరుగ్గా ఆడుతుండగా,అదుపు తప్పిన షాట్ ఆడి అవుట్ అయ్యాడు.జూన్ 15న వెస్టిండీస్‌పై ఆఖరి గ20 మ్యాచ్ ఆడిన ఐర్లాండ్,దీర్ఘ విరామం తర్వాత మళ్లీ రంగంలోకి దిగింది.హ్యారీ టెక్టర్,లార్కాన్ టకర్ అర్ధసెంచరీలతో తమ జట్టుకు పోటీ స్కోరు ఇచ్చారు. కానీ, ఇంగ్లాండ్ బ్యాట్స్‌మెన్ దూకుడుతో ఆరంభించి, చివర్లో కొన్ని వికెట్లు కోల్పోయినా సులభంగానే లక్ష్యాన్ని చేరుకున్నారు.ఇది ఇంగ్లాండ్‌కు ఐర్లాండ్‌పై గ20 ఫార్మాట్‌లో మొదటి విజయం కావడం విశేషం. ఇరు జట్లు మలహైడ్‌లోనే శుక్రవారం, ఆదివారం మళ్లీ తలపడనున్నాయి.

# అంతిఫాను ఉగ్రవాద సంస్థగా ట్రంప్ ప్రకటన



**వాషింగ్టన్,సెప్టెంబర్18:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అంతిఫాను ఉగ్రవాద సంస్థగా ప్రకటించారు.ఈ మేరకు తన ట్రూత్ సోసల్ ప్లాట్ఫామ్ ద్వారా ఆయన,ఈ విషయాన్ని తెలిపారు.అయితే దీన్ని ఎలా అమలు చేస్తారనేది స్పష్టంగా తెలియరాలేదు. అంతిఫాకు నిర్దిష్టమైన నాయకత్వంగానీ, కేంద్ర వ్యవస్థగానీ లేదు.ఫలితంగా ట్రంప్ ఎవరిని లక్ష్యంగా చేసుకుంటారన్న దానిపై సందిగ్ధత నెలకొంది.అమెరికా దేశభక్తులకు శుభవార్త మన యూఎస్ దేశభక్తులకు ఒక శుభవార్త "అంతిఫ్మాను, ఒక అనారోగ్యకరమైన,ప్రమాదకరమైన, తీవ్రవాద వామపక్ష విపత్తుగా,ఒక పెద్ద ఉగ్రవాద సంస్థగా గుర్తిస్తున్నాన్ను అని ట్రంప్ తన పోస్టులో పేర్కొన్నారు. దీనికి నిధులు సమాకూరుస్తున్నవారిపై అత్యున్నత చట్టపరమైనప్రమాణాలు,పద్ధతులకు గుణుణంగా దర్యాప్తు చేయాలని సిఫార్సు చేస్తాను. త్వరలో దీనికి సంబంధించిన ఉత్తర్వులు జారీ చేస్తాను.అనిఆయన తన పోస్ట్లో రాశారు.అంతిఫాకు ఛైర్మన్ వంటి నాయకత్వంగానీ, ప్రధాన కార్యాలయం అంటూ ఏదీ లేదు. అవసరం వచ్చినప్పుడుమాత్రం వేలసంఖ్యలో అంతిఫా కార్యకర్తలు గుమిగూడుతుంటారు. అజెండాకు తనుగుణంగా ఉద్యమిస్తుంటారు. అంతిఫాను భయంకర ఉగ్రవాద సంస్థగా, ఇటువంటి సామాజిక సమూహాలు ఇంకా చాలా ఉన్నాయని ట్రంప్ వ్యాఖ్యానించారు.

# రాహుల్‌పై బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్ ఫైర్



**న్యూఢిల్లీ,సెప్టెంబర్18:** దేశంలో ఓట్ చోరీ వ్యవహారం తీవ్ర దుమారం రేపుతోన్న విషయం తెలిసిందే. ఎన్నికల సంఘం సాయంతో ఓట్ల చోరీకి పాల్పడి బీజేపీ అధికారంలోకి వచ్చిందంటూ కాంగ్రెస్ అగ్రనేత,లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. తాజాగా బీజేపీ,ఈసీపై రాహుల్ తీవ్ర ఆరోపణలు చేశారు.కర్నాటక,మహారాష్ట్రలో జరిగిన ఎన్నికల్లో ఈసీ తీవ్ర అక్రమాలకు పాల్పడినట్లు ఆయన ఆరోపించారు.ఓట్ల చోరీతో భారత ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేస్తున్నవారిని ఎన్నికల సంఘం రక్షిస్తోందని విమర్శించారు.రాహుల్ ఆరోపణలపై బీజేపీ తీవ్రంగా స్పందించింది.రాహుల్‌పై బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్ ఫైర్ రాహుల్‌పై బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్ ఫైర్ రాహుల్ తన నిరాధారమైన ఆరోపణలతో దేశంలో బంగ్లాదేశ్, నేపాల్ తరహా పరిస్థితులను సృష్టించాలనుకుంటున్నారంటూ బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్ విమర్శలు గుప్పించారు.రాహుల్ నిరాధారమైన, తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. భారత ఎన్నికల సంఘం పక్షపాతం లేకుండా పనిచేస్తుంటే.. రాహుల్ ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే ప్రయత్నం చేస్తున్నారు. పౌరులను తప్పుదారి పట్టిస్తున్నారు. దేశంలో బంగ్లాదేశ్, నేపాల్ తరహా పరిస్థితులను సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నార్రు అని అనురాగ్ ఠాకూర్ విమర్శించారు.రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ దాదాపు 90 ఎన్నికల్లో ఓడిపోయింది. దీంతో ఆయనలో నిరాశ రోజురోజుకూ పెరుగిపోతోంది. అలాగే గెలుపుపై రాహుల్ గాంధీకి నమ్మకం పోయింది. ఆరోపణల రాజకీయాలను రాహుల్ తన అస్త్రంగా మార్చుకున్నారు.తప్పుడు,నిరాధారమైన ఆరోపణలు చేయడం రాహుల్ గాంధీకి అలవాటుగా మారింది. క్షమాపణ కోరడం,కోర్టుల నుంచి మందలింపులు పొందడం రాహుల్‌కు నిత్యకృత్యంగా మారింద్ది అని ఎంపీ అనురాగ్ ఠాకూర్ ఎద్దేవా చేశారు.